క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చౌరాస్తా నుంచి పాత బస్టాండ్ వరకు 33కేవీ లైన్ టవర్స్‌కు లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పట్టణంలోని కృష్ణ జ్యూయలరీస్, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, పాత బస్టాండ్, ఆర్‌బీనగర్, వీరభద్ర షాపింగ్ మాల్, హన్మాన్‌వాడ, సంజీవనగర్, రోడ్డు ఇరుపక్కల ఉన్న వాణిజ్య సముదాయాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని కోరారు.

భక్తుల మన్ననలు పొందాలి

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వైకుంఠద్వారం వద్ద ఏర్పాటు చేసిన తినుబండారాల దుకాణాన్ని గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. నాణ్యమైన తినుబండారాలు విక్రయించి భక్తుల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు.

నిత్యాన్నదానం ప్రారంభం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప, హనుమాన్ మాలధారులకు పల్లెర్ల కళ్యాణి, వెంకన్న దొంతోజు జ్యోతి, శ్రీనివాసాచారి, వడకాల సువర్ణ, యాదగిరి దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రామలింగం, శ్రీలక్ష్మివెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరి ఆలయంలో తిరుప్పావడ సేవ

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం స్వామి వారికి తిరుప్పావడ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో సుప్రభాత సేవ, సహస్రనామార్చన, స్వామి వారి నిత్య కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి 450 కిలోల అన్నప్రసాదం, పులిహోర, లడ్డు, వడ పిండి వంటలను నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

జెట్ట రవీందర్‌కు సన్మానం



జెట్ట రవీందర్‌ను సన్మానిస్తున్న ఎంఈఓ

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జెట్ట రవీందర్ ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పొందారు. గురువారం రవీందర్‌ను ఎంఈఓ కొత్త మహేదేవరెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ సత్తయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డి పాల్గొన్నారు.

సభకు తరలిరావాలి

భూదాన్‌పోచంపల్లి : చౌటుప్పల్‌లో డిసెంబర్ 15న నిర్వహించనున్న సీపీఎం జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, మున్సిపల్ కార్యదర్శి దుబ్బాక జగన్, మంచాల మధు, వడ్డేపల్లి యాదగిరి, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉర్సు



ఖాజానసీరుద్దీన్ బాబా దర్గా

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్ పరిధిలోని ఇప్పల్ల గ్రామంలోని ఖాజానసీరోద్దీన్ బాబా ఉర్సు శుక్రవారం ప్రారంభం కానుంది. ఉత్సవాల సందర్భంగా దర్గాను ముస్తాబు చేశారు. శుక్రవారం గంధం ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొననున్నట్లు దర్గా కమిటీ చైర్మన్ బీసు చందర్ గౌడ్ తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో మేక మృతి

బొమ్మలరామారం: మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన నాగయ్య గురువారం తన మేకలను మేతకు తోలుకెళ్తుండగా.. ఎస్సీ కాలనీ సమీపంలో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను మేక ఎక్కడంతో విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. మృతిచెందిన విలువ రూ.10వేలు ఉంటుందని, ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతోన తన మేక మృతిచెందిదని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

మహనీయుడు జ్యోతిరావు పూలే



భువనగిరిటౌన్ : పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



గుండాల విద్యుత్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

భువనగిరిటౌన్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం ఉన్నారు. సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పూలే వర్ధంతి కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్ , సుమన్, లోకేష్, చందు, సన్నీ పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎర్ర శివరాజ్, కొడారి వెంకటేశం, ధరణికోట నర్సింహ, అయిలయ్య, మచ్చ ఉపేందర్ పాల్గొన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నంపట్ల కృష్ణ, మాయ కృష్ణ, వెంకటేష్, చింతల శివ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, కలకోట రాజగోపాల్, భైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆచంట భాగ్యశ్రీ, మంచాల భవాని, సుధారాణి, రాజశేఖర్ రెడ్డి, నాతి మల్లేశం గౌడ్, గంధమల్ల విశ్వరూపం, భాగ్యశ్రీ, మౌనిక, స్వాతి తదితరులు ఉన్నారు.

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.గోపాల్‌రెడ్డి, కె.కృష్ణ, ఎం.స్వర్ణలత, సామాజిక కార్యకర్త వేముల సైదులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకర్య, పుట్ట మల్లేశం, ఎగ్గిడి శ్రీశైలం, లోకేష్, చెక్క వెంకటేష్ పాల్గొన్నారు.

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, నాయకులు అవిలుమల్లు, బయ్యని రాజు, గడ్డం నర్సింహ, కూరాకుల అంజయ్య, గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నోముల రమేష్, పోచం సోమయ్య, గౌరు శ్రీనివాస్, కందుకూరి ప్రకాష్, దశరథ, లోడె రాజు, అంజయ్య, రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

వలిగొండ : మండల కేంద్రంలో కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం, ఏటేల్లి నరసింహ, పోలేపాక గణేష్, గడ్డం సుదర్శన్, వేముల లక్ష్మయ్య, కలిమేర నరేష్, కొరబోయిన మహేష్, వేముల రామకృష్ణ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రవణ్‌కుమార్, రమేష్, స్వామి, విష్ణు, కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలో

గుండాల : మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు కూరాకుల అంజయ్య, కొల్లోజు వేణు, శేఖర్, దశరథ, బాలకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.



మోత్కూరు : మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వలిగొండ : జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేట : కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో..

కనులపండువగా కల్యాణ మహోత్సవం



భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న వేద పండితులు

వలిగొండ : మండలంలోని సుంకిశాల గ్రామంలో శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామిఅమ్మవార్ల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారికి మల్లారెడ్డి సోదరులు పైళ్ల అచ్చిరెడ్డి దంపతులు, పైళ్ల రాజిరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పైళ్ల సంజీవరెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బీమా నాయక్, వాకిటి అనంతరెడ్డి, సత్యనారాయణ, జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, పాశం సతి రెడ్డి, గుల్‌బం లక్ష్మరెడ్డి, యుగంధర్ రెడ్డి,గరిసె రవి,బాతరాజు బాల్ నర్సింహ్మ, బద్దం సంజీవరెడ్డి, ఉపేందర్ బోస్, శ్రీనివాస్, కిష్టయ్య పాల్గొన్నారు.

ఫార్మా రంగానికి ఉజ్వల భవిష్యత్



ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

భువనగిరి రూరల్ : ఫార్మారంగానికి ఉజ్వల భవిష్యత్ ఉందని యూనిటీ కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం యూనిటీ ఫార్మసి కళాశాలలో ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సోమచంద్, శ్రీ పల్లె గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పిజీ కళాశాల ప్రిన్సిపాల్ సరిత, ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ జయకర్, ఏవో సునీత, ఇస్మాయిల్, సాహితి, అమర్నాథ్, అనిత, ప్రియాంక, రాజీవ్, శ్వేత, అమూల్య, పారిజాత, మహేష్, నాగరాజు, హైమద్, దివ్య పలువురు అధ్యాపకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి

రామన్నపేట : రైతులు పండించిన పత్తిని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో జరిగిన రైతుసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్‌లో పత్తిసాగు నమోదు కాలేదని సీసీఐ వారు పత్తిని కొనుగోలు చేయకుండా వెనక్కు పంపడం సరికాదన్నారు. సీసీఐ వారి నిబంధనలతో పత్తి రైతులు దళారులకు పత్తిని అమ్ముకోవాల్సివస్తోందన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బొడ్డుపల్లి వెంకటేశం, ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్, బల్గూరి అంజయ్య, మీర్‌ఖాజా పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం

చౌటుప్పల్ రూరల్ : ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం తీరుపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమావేశంలో చింతల మణికంఠ,మేకల అభి,చిమకంద్ల భాను,ఎర్రోజు శ్రీకాంత్,శంకర్,ఎలకరాజు శివ, బక్క నందు,నర్సింహ, కిషోర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు . గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో పా ల్గొని మాట్లాడారు. చందుపట్ల పీఏసీఎస్ రుణమాఫీ కాని వారికి వెంటనే రుణమాఫీ చేయాలన్నా రు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకెజీ, భూ నిర్వాసితులకు నష్టపరిహా రం వచ్చినట్లు తెలిపారు. కాలనీల అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అందకు ముందు మున్సిపాలిటీలో తెలంగాణ ఉద్యమకారులు జిట్టా బాలకృష్ణారెడ్డి, బె ల్లి లలిత విగ్రహాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు.

బస్టాండ్ పరిశీలన..

భువనగిరి బస్టాండ్‌ను గురువారం రాత్రి ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. హైవే వెంట వెళ్లే బస్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్వర్ణగిరి, యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాలు ఉన్న నేపథ్యంలో బస్సుల సంఖ్య పెంచే విధంగా చర్య తీసుకోవాలన్నారు. నల్లగొండ నుంచి కొన్ని బస్సులను ఉప్పల్ వరకు నడిపించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలపై వినియోగదారులసంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేశం వినతి పత్రం అందజేశారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



చౌటుప్పల్ : చిరువ్యాపారులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను గురువారం పలువురు బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తి కాకపోవడంతో చిరువ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీవనోపాధి కోల్పోతున్న చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, నాయకులు దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, ఊడుగు యాదయ్య, కాసుల వెంకటేశం, ఎల్లంకి పాండు, పబ్బు వంశీ, ఉష్కాగుల నాగరాజు, బాతరాజు లింగస్వామి, మారగోని గణేష్, కానుగు శేఖర్, ఓరుగంటి భానుప్రకాష్, కొండూరు దుర్గయ్య, గోశిక నరహరి పాల్గొన్నారు.

బైక్ ర్యాలీలు జయప్రదం చేయాలి

వలిగొండ : డిసెంబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్న బైక్ ర్యాలీలను జయప్రదం చేయాలని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశంని ర్వహించారు. కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, కొప్పుల యాది రెడ్డి, రాచకొండ కృష్ణ, శ్రీ లోజు శ్రీరాములు, బంధారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, బందారం రాములు, మంద నరసింహ, మైసొల్ల మచ్చ గిరి, బచ్చు శ్రీనివాస్, కందుల తానీషా, రాస వెంకట్ , దయ్యాల వెంకటేశం,లోడే లింగస్వామి గౌడ్, ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, బుంగమట్ల మహేష్, మందడి రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శేపూరి నర్సింహ

చౌటుప్పల్ : మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు శేపూరి నర్సింహ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి పూర్తిగా విరుద్ధమన్నారు. 341ఆర్టికల్‌ను రద్దు చేసే అధికారం సుప్రీంకోర్టుకు లేదన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టం చేయాల్సి ఉందన్నారు. సింహగర్జన సభ తర్వాత రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగిస్తామన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు ఎడ్ల లింగస్వామి, యనమల్ల నాగరాజు, ఆవుల గణేష్, కట్ట శంకర్, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్, వల్లబోతు భాస్కర్, సాతిరి సత్యం, సుంకరి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు(ఎం): కేజీబీవీలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యే క అధికారి ఎం. పద్మ, సీఆర్‌టీలు సంధ్య, భారతమ్మ, జావెద్ సుల్తానా, సరిత, క్రాంతి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

ఆలేరురూరల్ : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ విమర్శించారు. గురువారం మండంలోని శ్రీనివాస్‌పురం గ్రామంలో సీపీఐ మండల సమావేశాన్ని నిర్వహించారు. సీపీఐ పార్టీ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కనకయ్య, స్వామి, పరుశరాములు, సత్యనారాయణ, నరసింహులు, అంజయ్య, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

ఆరుగ్యారంటీలు అమలు చేయాలి

మోత్కూరు : ఆరుగ్యారంటీ పథకాలు అమలు చేయాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు.గురువారం సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం పానుగుల్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, యాదయ్య, మల్లేషం, కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



రాజాపేట : మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలిస్తున్న జిల్లా అధికారి లింగారెడ్డి



ఆత్మకూరు(ఎం) : రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి

రాజాపేట : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి లింగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నెమిల ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పరిశీలించారు. వంట సరుకులను పరిశుభ్రమైన పాత్రల్లో నిలువచేసుకోవాలన్నారు. ఆ యన వెంట ప్రధానోపాధ్యాయుడు నెమిల భరత్‌కుమార్, ఉపాధ్యాయులు మమత పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ..

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మాధవిలత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత బుధవారం రాత్రి విద్యార్థులతో కలిసి నిద్ర చేశారు. గురువారం ఉదయం పాఠశాలల్లోన స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. బియ్యం, కూరగాయల నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధి కారి పద్మ తదితరులు ఉన్నారు. మండల కేంద్రంలోని బీసీ, ఎస్సీ బాలుర, బాలికల హాస్టల్‌లను మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ రాములు నాయక్, సూపరిండెంట్ ఎ.లోకేశ్వర్‌రెడ్డి పరిశీలించారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

గుండాల : ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తహసీల్దార్ జాలకుమారి అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి నిద్ర చేశారు. గురువారం ఉదయం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆమె వెంట ఎంఆర్ఐ అనసూర్య, ఎస్ఓ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



చౌటుప్పల్ రూరల్ : విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు



బొమ్మలరామారం : విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చౌటుప్పల్ రూరల్: వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు అన్నారు. మండలంలోని చిన్నకొండూర్, పెద్దకొండూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.యాదగిరిరెడ్డి, శిరీష, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, వంశీకృష్ణ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ఆశ్రయ్ ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, డాక్టర్ శ్వేత, భార్గవరావు, శరత్ చంద్ర, ఉపాధ్యాయులు నర్సింహ, వీరేషం గౌడ్ పాల్గొన్నారు.

• నిరుపయోగంగా ఓపెన్ జిమ్‌లు



పిలాయిపల్లిలో చెత్తకుప్పల మధ్య ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి, జగత్‌పల్లి గ్రామాల్లో లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు నిరుపయోగంగా మారాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు రూ. 3 లక్షల మంజూరు చేసింది. అయితే పిలాయిపల్లి గ్రామంలో గోరీల పక్కన, చెత్త కుప్పల మధ్యన.. జగత్‌పల్లి గ్రామంలో ప్రకృతివనంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఓపెన్‌జిమ్‌లను వినియోగించడం లేదు. దీంతో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఓపెన్ జిమ్‌లు నిరుపయోగంగా మారాయి.




జగత్‌పల్లిలో ప్రకృతివనంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ, ధికార ప్రతినిధిగా వద్దిగల్ల రాజు, ఉపాధ్యక్షుడిగా గోపి నాగరాజు, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడిగా సుంచు ప్రేమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు బూడిద జానీ, వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్, బూడిద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే, మాజీ జెడ్పీటీసీ కొంగరి భాస్కర్ విగ్రహాల ఆవిష్కరణకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు, చైర్మన్ కొండమడుగు ఎల్లస్వామి, చెన్నకేశవ దేవాలయం చైర్మన్ సన్న నర్సింహ, ఇటమోని నరేందర్, పవర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండమడుగు కృష్ణస్వామి, పాండు, ఇట్టమోని మహేశ్, శేఖర్‌రెడ్డి, ఇటమోని నర్సింహ, ఎల్లయ్య, పాతగల్ల నర్సింహ, మల్లేశ్, స్వామి, సత్తయ్య, యాదయ్య, చంద్రశేఖర్, భాస్కర్, శ్రీకాంత్, తరుణ్ పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తప్పవు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డుపై చెత్త వేసిన వారికి జరిమానా విధించారు.